రేపు గ్రీవెన్స్ డే రద్దు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈనెల 16న సోమవారం కనుమ పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవుదినం కావడంతో జిల్లా సచివాలయంలో నిర్వహించే గ్రీవెన్స్‌డేను రద్దు చేస్తున్నట్లు శనివారం జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈవిషయాన్ని అర్జీదారులు గమనించి దూరప్రాంతాల నుండి జిల్లా సచివాలయానికి రావద్దని కలెక్టర్ తెలిపారు.

కళతప్పుతున్న సంక్రాంతి

ప్రజాశక్తి-తిరుపతి సిటి

సంక్రాంతి పండగ అంటే ప్రతి ఒకరికి చిన్నపెద్ద, పేద, ధనిక, కుల, ప్రాంతాలకు సంబంధం లేకుండా అందరికీ ఆనందదాయకమైన పండుగ. ఇటు తమిళనాడు, అటు కర్ణాటక రాష్ట్రాలకు సరిహద్దులుగా ఉన్న ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సంక్రాంతి సంబరాలు గతంలో అంబరాన్ని అంటేవి. ఒక పక్క ఆంధ్రుల సంప్రదాయాలు, మరోపక్క తమిళలు ఉత్సవాలు, ఇంకోపక్క కన్నాడీయుల ఆడంబరాలు అన్ని కలిపి మూడు రోజుల పాటు పండగలు జరుపుకోవడంతో చిత్తూరు జిల్లాకు సంక్రాంతికి ప్రత్యేక స్థానం ఉండేది.

ప్రతి ఇంటిముందు డిసెంబరు 16వ తేదీ నుంచి ఉదయాన్నే ఇంటి ఇల్లాలు నిద్రలేచి తలస్నానాలు చేసి రంగు రంగులు ముగ్గులు వేసి, వాటిలో గోపేడతో చేసిన గొబ్బమ్మలు పెట్టి వాటికి పసుపు, కుంకుమలు దిద్దు రకరకాల పూలతో అలంకరించేవారు. ఇది ప్రతి రోజు ఉదయం సంక్రాంతి పండుగలు పూర్తయ్యే వరకు జరుపుకునేవారు. భోగీమంటల కోసం రకరకాల కట్టెలు భారీస్థాయిలో తీసుకొచ్చి పెద్దపెద్ద మంటలు వేసేవారు. మా ఇంటి ముందు భోగి మంట పెద్దఎత్తున లేచిందని గొప్పలు చెప్పకునేలా ఉత్సాహంగా భోగి పండుగ అర్ధరాత్రి నుంచి ప్రతి ఇంటి ముందు సంప్రదాయ బద్ధంగా మంటలు వేసుకునేవారు. అదే భోగి మంటలో నీళ్లు కాంచి ఆవేడి నీటితో ఇంటిళ్ల పాది తలంటి స్నానాలు చేసి కొత్తబట్టలు ధరించి, రకరకాల మాంసాహారాలు ఆరగించి ఆనందించేవారు.

సాయంత్రం సమయానికి ఊరు ముందు చేరి అందరూ కలిసి హాస్యకథలు, పిట్టకథలు చెప్పకుంటూ ఆనందహేళీ చేసేవారు. సంక్రాంతి పండుగ అంటనే మామ మరుదళ్ల సవాళ్లు అనేవారు. కొత్త అల్లులు, మరదళ్లు, కోడాళ్లు, బంధువులతో చురకలకు కొదవ ఉండేది కాదు. హరిదాసులు భక్తిగీతాలు, వేషదారణ, సంప్రదాయ వస్త్రాలంకరణ, గంగిరెద్దుల ఆట పాటలు, ఇళ్ల ముందు రకరకాల రంగువల్లీలు, లడ్డులు, నిప్పట్లు, బూందీ, పాలకొవ్వలు, మైసూరుపాకులు, బాదుషాలు, మిక్సరీ, బోండాలు, వడలు, సుగీలు, బజ్జీలు రకరకాల కూరకాయలతో చేసిన వంటపదార్థాలు, పులిహోర, దద్దోజనం, బెల్లం పొంగలి, చెరుకు రసాలతో చేసిన పొంగళ్లు, నోరూరించే ఆహార పదార్థాలకు కొదవ ఉండేది కాదు.

ఇంటిళ్ల పాది ఒక చోట చేరి వూరంత కలిసి కబ్బాడీ, తొక్కుడు బిల్లు, బిల్లంకోడు, తాడాట, ఒత్తోత్తిసూరోత్తి, లెప్పాట, గాలిపటాలు ఎగరేయడం, కుందాట, ఖోఖో వంటి ఆటలు ఆడుతూ ఆనందంగా గడిపేవారు. కనుమ రోజు ఇంటిలో ఉన్న ఆవులకు, దూడలకు, ఎద్దులకు పండగ చేసేవారు. పశువులను చెరువుగట్టుకు తీసుకెళ్లి ఒళ్లంత శుభ్రం చేసి, కొమ్ములను నాజుకగా చెక్కి, వాటికి రంగులు వేసి, బెలూన్లు కట్టి, వివిధ రకాల వస్త్రాలు, రంగులతో పశువులను అందంగా అలంకరించి, ఊరింత ఊరేగిస్తు, తమ ఆవు అందంగా ఉంది, తమ ఎద్దు పుష్టిగా ఉంది, తమ దూడ నాజుకుగా ఉంది అంటూ ప్రదర్శనలు చేసి సంతోషపడేవారు.

పట్టణాల్లో ఉద్యోగరిత్యా నివాసం ఉండేవారందురు సంక్రాంతి సెలవులకు తప్పకుండా తమ సొంతూరైన పల్లెలకు వెళ్లి ఆనందంగా గడిపేవారు. ప్లిలలకు పెద్దల పట్ల ఎలా నడుచుకోవాలి. తోటివారితో ఎలా ఉండాలి, సంప్రదాయాలు, మానవీయ విలువులు అన్ని తెలిపేవారు. అమ్మమ్మ తాతయ్యల వద్ద పిల్లలు కథులు చెప్పించుకుని అందులోని నీతిని అర్థం చేసుకుని మంచివైపు పయనించేందుకు సహాయపడేది. ఇప్పుడు అవన్నీ కరువయ్యాయి. విలువులు క్షీణించాయి, సంప్రదాయాలు అటకెక్కాయి, పండగలు పస్తులు మయం అవుతున్నాయి. పల్లె అంటేనే దుఖఃం పెళ్ళుబిగేలా అవుతోంది. పెద్దలు నోరుమొదపరు, పిల్లలకు భయభక్తులు కరువయ్యాయి. అంతా సెల్‌ఫోన్ మయం. కార్పొరేట్ జీవితం. సంపాదనే ప్రతి ఒకరి ధ్యేయంగా మారుతుండడం శోచనీయం.

రైతులు, రైతు కూలీలు వ్యవసాయానికి అధికబాగం పక్కన పెట్టేశారు. ఉన్న భూములను అమ్ముకుని పట్టణాల బాటపడుతూ తమ పిల్లలకు బంగారు భవిష్యత్తు ఇవ్వాలని వ్యాపారాలకు, కార్పొరేట్ సంస్థల్లో ఉడిగాలకు వెళ్లుతున్నారు. మూడు రోజుల సంక్రాంతి సంబరాలకు సొంతూర్లకు వెళ్లాలంటే అయిష్టత. అక్కడ తమకంటూ చెప్పకునేందుకు కనీసం ఇళ్లు కూడా లేని పరిస్థితి. వ్యవసాయం దండగ అనే పరిస్థితి దాపురించడం. చేసిన అప్పలకు వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలకు ఉరిగొల్పల ప్రస్తుత పరిస్థితులు. ఏళ్లతరబడి మట్టి పిసుకుని కష్టించే తమకు ఓపిక నశించింది. ఈ పోటీ ప్రపంచంలో తమ పిల్లలైన సుఖంగా ఏదైనా ఉద్యోగ చేసుకుని జీవించాలని భావిస్తున్నారు. పైగా పట్టణాల బాట పట్టేక పిల్లలు అధునిక ప్రపంచానికి అలవాటుపడుతున్నారు. సెల్‌ఫోన్లే జీవితం అవుతున్నాయి. సెల్‌ఫోన్ల మోజులో, ద్యాసలో పడి అనునిత్యం ఎక్కడో ఒక చోట యువత మరణిస్తున్నారు. తల్లిదండ్రులు, తోబుట్టువులు, మిత్రులు, బంధువులు, శ్రేయోభిలాషులకంటే సెల్‌ఫోన్ యువతకు ఎక్కువ మక్కువ అవుతోంది.

దీంతో పల్లెలకు వెళ్లేవారు తక్కువ అవుతున్నారు. పల్లెల్ల గతంలో ఉన్న ఉత్సాహం, ఉత్తేజం ఇప్పడు కరువు అవుతోంది. దీంతో సంక్రాంత పండుగకు రానురాను కళ తప్పుతోంది. గతంలో పండుగ అంటే ప్రతి ఒకరికి అండ, ఇప్పడు పండగ అంటే దండగ అనేలా సమాజంలో మార్పు వస్తుండడంతో పండగలకు కళ తప్పుతున్నాయి. ముందటి పండుగలు, పల్లెల్లో సంబరాలు, ప్రతిఒకరి ముఖాల్లో ఆనందాలు రావాలని కోరుకుందాం. అందుకు అవసరమైతే ప్రతి ఒకరు చేయి చేయి కలిపి యువతను ఆనంద సమాజం వైపుకు కదిలిద్దాం.

జల్లికట్టు, కోడి పందేలు, జూదంపై పోలీస్ నిఘా

30 యాక్టు అమలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సంక్రాంతి వచ్చిందంటే చాలు పట్టణప్రాంతాల్లో జూదం, గ్రామీణ ప్రాంతాల్లో కోడిపందేలు, జల్లికట్టుతో చిన్నా, పెద్ద తేడా లేకుండా పోలీసు ఆంక్షలను లెక్క చేయకుండా రెచ్చిపోతుంటారు. వీటికి అడ్డుకట్ట వేసేలా పోలీస్‌శాఖ ఈఏడాది సంక్రాంతి పండుగను సాంప్రదాయ దుస్తులు, పిండివంటలతో సంతోషంగా జరుపుకోవాలని సూచిస్తోంది. సంక్రాంతిని దృష్టిలో ఉంచుకొని అనతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్, చిత్తూరు జిల్లా ఎస్‌పి రిషాంత్‌రెడ్డి పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా యాక్ట్ 30ని అమలు చేయడంతో పాటు గతంలో పేకాట, ఇతర జూదక్రీడల్లో అరెస్టు అయిన వారితో పాటు కోడిపందేలు, జల్లి కట్టు నిర్వహించే వారిపై నిఘా ఉంచి బైండోవర్ కేసులు పెడుతూ అదుపులోకి తీసుకోవాలని ఆదేశాలు జారీ అయ్యాయి. శాంతి భద్రతలు విఘాతం కల్పించే రౌడీ మూకలు, రౌడీ షీటర్లను అదుపులోకి తీసుకుంటున్నారు.

జల్లికట్టు, కోడిపందేల నిర్వహణ కోసం ఖాళీ స్థలాలు, తోటల్లో అనుమతులు ఇచ్చే వారిపై పోలీసులు కేసులు నమోదు చేయనున్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఏఏ ప్రాంతాల్లో కోడి పందేలు, జిల్లా నిర్వహించే అవకాశం ఉందనే విషయాన్ని సేకరించి ప్రత్యేక పోలీస్ టీములు ఏర్పాటు చేసి నిఘా ఉంచారు. ముఖ్యంగా సంక్రాంతి, కనుమ రోజుల్లో ఎక్కువగా జల్లికట్టు, కోడిపందేలాలు నిర్వహించే అవకాశం ఉండటంతో మండల పరిధిలోని పోలీసులు జూదం, ఇతర అసాంఘీక క్రీడలునిర్వహించే వారిపై ఓ కన్నేశారు. 30 పోలీస్ యాక్టును ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు. సాంప్రదాయ క్రీడలు నిర్వహించుకొని సంక్రాంతిని సంతోషాల మధ్య జరుపుకోవాలని పదేపదే పోలీస్‌శాఖ కోరుతున్నా జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో మూగజీవాలను హింసకు గురిచేసేలా జల్లికట్టు, కోడి పందేలు, జూదం వంటివి గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోతున్నాయి. ఇలాంటి కార్యర్రమాలు నిర్వహించే వారు స్థానికంగా ఉండే ప్రజాప్రతినిధుల అండదండలు పుష్కలంగా ఉంటున్నాయనే విమర్శలున్నాయి. చట్టఉలంఘన కార్యక్రమలు నిర్వహించే ప్రాంతాలను ముందుగా గుర్తించి ఫికెట్లు ఏర్పాటు చేశాయని జంతు ప్రేమికులు, అభ్యుదయవాదులు కోరుతున్నారు.

జల్లికట్టు, కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

జిల్లాలో 30పోలీస్ యాక్టు అమల్లో ఉంది. జిల్లాలోని ఏ ప్రాంతంలోనైనా జల్లికట్టు, కోడి పందేలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ - 100 లేదా జిల్లా పోలీసు వ్యాట్సాప్ నంబర్ 94409 00005కు ఫోన్, మేసేజ్ పంపవచ్చు. సమాచారం చేర వేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది. మండల స్థాయిలో తహశీల్దార్, ఎస్ఐ, జంతు సంక్షేమబోర్డు సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దుంటూ ఆటోల్లో స్పీకర్ ద్వారా ప్రచారం, సమావేశాలు నిర్వహించడం జరిగింది. అలాగే సంక్రాంతి సెలవుల్లో ఇంటి తాళం చేసి దూర ప్రాంతాలకు వెళ్లేవారు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా ప్రత్యేక నిఘా ఉంచుతాం.

- రిషాంత్‌రెడ్డి, జిల్లా ఎస్పీ

భోగి మంటల్లో చీకటి జీవో నెంబర్ 1

నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నిరసనలు, ప్రదర్శనలు చేసే హక్కు లేదంటూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చి చీకటి జీవో 1ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ శనివారం స్థానిక తెలుగుదేశం జిల్లా కార్యాలయం ఎదుట భోగి మంటల్లో వేసి రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరశిస్తూ నినాదాలు చేశారు. హైకోర్టు జీవో విషయంలో ఇచ్చిన తీర్పు హర్షనీయమని మాజీ మేయర్ కఠారి హేమలత అన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సురేంద్ర కుమార్, కార్పొరేటర్ అశోక్, జిల్లాపార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, టిడిపి నాయకులు కంద, రాజశేఖర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే లెనిన్ నగర్‌లో సిపిఐ నాయకులు చీకటి జీవో 1 ప్రతులను భోగిమంటల్లో వేసి నిరసన వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరకుశత్వంగా ప్రతిపక్షాలను అనచివేయాలని ప్రయత్నిస్తోందని ప్రజాపోరాటాల ద్వారా రాజ్యాగం కల్పించిన హక్కులను సాధించుకోవాలని సిపిఐ నేతలు పిలుపునిచ్చారు.

జీతాలు చెల్లించండి..

చెత్త తరలింపు ఆటో డ్రైవర్ల నిరసన

అర్ధనగ్నంగా నిరసన వ్యక్తం చేస్తున్న క్లాప్‌డ్రైవర్లు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: క్లాప్ ఆటో డ్రైవర్లకు రెండు నెలల జీతాలు ఇవ్వాలని కోరుతూ క్లాప్ డ్రైవర్లు నగర పాలక సంస్థ గ్యారేజీ ఎదుట శనివారం అర్ధనగ్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా క్లాప్ డ్రైవర్ల యూనియన్ నాయకులు అజీమ్ బాషా, హేమచంద్ర మాట్లాడుతూ నగరపాలక సంస్థలో రెడ్డి ఎంటర్‌ప్రైజెస్ విజయవాడ వారు కాంట్రాక్టర్ తీసుకొని తడి చెత్త, పొడి చెత్త పేరుతో క్లాప్ ఆటో డ్రైవర్లను నియమించడం జరిగిందన్నారు. క్లాప్ ఆటో డ్రైవర్లకు గత రెండు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో సంక్రాంతి పండుగ రోజున కుటుంబాలు పస్తులతో ఉండాల్సిన పరిస్థితిని రెడ్డిఏజెన్సీ కల్పించడం దుర్మార్గమన్నారు. ప్రతినెలా జీతాలు సక్రమంగా చెల్లిస్తామని అధికారుల వద్ద ఒప్పందం కుదుర్చుకొని సక్రమ జీతాలు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. సంక్రాంతి పండగ పూట క్లాప్ ఆటో డ్రైవర్‌కు జీతాలు ఇవ్వకపోవడంతో కడుపు పైన తడి బట్టలు వేసుకునే పరిస్థితిని రెడ్డిఏజెన్సీ కల్పించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెడ్డి ఏజెన్సీ సంబంధించిన అధికారులు జోక్యం చేసుకొని క్లాప్ ఆటోడ్రైవర్లకు ఇవ్వాల్సిన రెండు నెలల జీతాలను చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

గోవిందరాజు స్వామి ఆలయంలో భోగితేరు

ప్రజాశక్తి-తిరుపతిసిటి: భోగి పండుగను పుస్కరించుకున గోవిందరాజు స్వామి ఆలయంలో భోగితేరును శనివారం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం బోగితేరుపై ఆండాల్ అమ్మవారు, శ్రీకృష్ణస్వామివారిని కొలువదీర్చి ఆలయ మాఢవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో విఆర్.శాంతి, ఏఈవో రవికుమార్‌రెడ్డి, సూపరింటెండెంట్ మోహన్‌రావు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ ప్రసాదమూర్తిరాజు పాల్గొన్నారు.

విశ్వనాథ్‌ను సత్కరించిన మందకృష్ణ

ప్రజాశక్తి- తిరుపతి సిటి: ఆంధ్రప్రదేశ్ ఎంఎస్‌పి అధ్యక్షులుగా ఎన్నికైన విశ్వనాద్‌ను మహాజన సోసలిస్ట్ పార్టీ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగా గనంగా తస్కరించారు. మాదిగల అభివృద్ధికి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విశ్వనాద్‌కు మందకృష్ణ సూచించారు. ఈ కార్యక్రమంలో గోపి, రాజేంద్ర, చెంగల్‌రాయులు, ప్రబాకర్, మదన్‌మోహన్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

సైకో సైకిల్ పోవాలి.. మళ్ళీ జగనన్నే రావాలి..

రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్‌కె.రోజా

ప్రజాశక్తి- నగరి

జీవో నంబర్ ఒకటిని చంద్రబాబు నాయుడు తగలబెట్టడం ఆయన అహంకారంకి నిలువెత్తు నిదర్శనమని రాష్ట్ర పర్యాటక, క్రీడలు, సాంస్కతిక మరియు యువజన అభ్యుదయ శాఖా మంత్రి ఆర్‌కే.రోజా మండిపడ్డారు. శనివారం నగరిలోని తన స్వగృహంలో కుటుంబ సభ్యులతో భోగి మంటలు వేశారు. అలాగే తెలుగు రాష్ట్రాల ప్రజలకు భోగి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. తన సభలకు జనాలు రాకపోవడం వల్ల, సందుల్లోనే సభలు పెడతాను, జనాలను అందులో కుక్కి జనసంద్రోహంలా పబ్లిసిటీ చేసుకుంటానంటూ, 11 మంది ప్రజల ప్రాణాలు పోయినా, 23మంది ఛతగాత్రులైన ఫర్వాలేదు కానీ తనకి అధికారమే పరమావధంటూ పబ్లిసిటీ చేసుకునే చంద్రబాబు ఆట కట్టేందుకే జీవో నెంబర్ తీసుకొచ్చారు తప్ప మరి కారణాలు లేదని విషయం ప్రజలు జీవో నెంబర్ ఒకటిని చదివితే అందరికీ అర్థం అవుతాదన్నారు. 40ఏళ ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు నాయుడు అమ్మ ఒడి లాభమా నాన్న బుడ్డి నష్టమా అన్నట్టుగా మాట్లాడటం చూస్తే జనాలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. అమ్మఒడి లాభమని, ఎందుకంటే ఒక విద్యార్థి చదివి ఉద్యోగ సంపాధించి ఆర్థికంగా స్థిరపడితే తద్వారా ఆ కుటుంబం కూడా సమాజంలో పై స్థాయికి చేరుకుంటుందనే ఉన్నత తపనతోనే ప్రభుత్వానికి భారమైన కూడా అమ్మఒడి, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, జగనన్న విదేశీ విద్య, ఫీజ్‌రీయింబర్స్మెట్ పేరుతో ప్రపంచ స్థాయి పోటీలకు తగ్గట్టుగా సిబిఎస్ఐ విద్య, ఇంగ్లీష్ మీడియం, బైజుస్ కంటెంట్ కలిగిన ట్యాబ్‌లతో సహ సకలసౌకర్యాలు అందించి వ్యక్తిని, వ్యక్తిత్వాన్ని, భవిష్యత్తును ఉన్నతస్థాయి చేరా వేసేందుకు జగనన్న పథకాలు తీసుకువచ్చారు కాబట్టి అమ్మ ఒడే లాభమని అన్నారు. నాన్న బుడ్డి నష్టమేనని, ఎందుకంటే మద్యపాన వ్యసనానికి లోనయి, వ్యసనానికి లోనైనా వ్యక్తితో పాటు ఆ కుటుంబం కూడా ఆర్థికంగా చితికిపోయి, ఆఖరికి లివర్లు దెబ్బతిని ఆసుపత్రిలో చేరి చికిత్స చేయించుకునే దుస్థితి ఉండకూడదు అనే మంచి ఆలోచనతో జగనన్న అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఖజానాకి రాబడి రాకపోయినా దాదాపు 43 వేల బెల్టు షాపులను తొలగించడంతో పాటు, మద్యపాన షాపుల సమయాన్ని తగ్గించి కష్టపడే మగాడి ఆదాయం కుటుంబానికి పోయి చేరేందుకు దోహదపడుతున్నాయని అన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు అయ్యప్పస్వామి మాల వేసుకోవడం వలన ఎవరు మద్యం తాగినందుకు రావడంలేదని ద్వారా ప్రభుత్వ ఖజానాకు ఆదాయం రావట్లేదని అపహాస్యం చేసిన వ్యక్తి ఈరోజు ఇలా మాట్లాడటం చూస్తే హాస్యాస్పదంగా ఉందని చంద్రబాబు నాయుడుకి చురచకలంటించారు. అలాగే రాష్ట్రం విడిపోయినప్పుడు ముక్కలుగా ఉన్న రాష్ట్రాన్ని అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు చెక్క చేస్తాడని చూస్తే రాష్ట్రం మీద దాదాపు 3 లక్షల కోట్ల రూపాయల అప్పు చేశాడని, ఇలాంటి వ్యక్తులు సైకో పోవాలి సైకిల్ రావాలంటున్నారని, నిజానికి జనాలు కోరుకునేది జన సైకో పోవాలి, సైకిల్ పోవాలి, జగనన్న మళ్ళీరావాలని కోరుకుంటారన్నారు అని తెలిపారు.

రైతు సమస్యలు పరిష్కరించాలంటూ దీక్ష

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కాంగ్రెస్, టిడిపి, వైసిపి ఇలా నాయకులు మారుతున్నా రైతులు తలరాతలు మారడం లేదంటూ భోగి పండుగ రోజున రైతు నాయకులు, వెంకటాచలం నాయుడు శనివారం గాంధీ విగ్రహం ఎదుట నిరసన దీక్ష చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు చిత్తూరు సహకార డైయిరీ, షుగర్ ఫ్యాక్టరీ మూడపడి ఏండ్లు గడస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. గతంలో రాజశేఖర్‌రెడ్డి, చంద్రబాబునాయుడు, వైఎస్ జగన్‌లు పాలడైరీని తెరిపిస్తామంటూ హామీలు గుప్పించి అమ్యూల్ డైయిరీకి లీజుకు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. రైతులకు గిట్టుబాటుధర కల్పిస్తామని, పాడిరైతులను ఆదుకుంటామన్న పాలకులు మాటలు నెరవేరక చిత్తూరు జిల్లా రైతులు నిండా అప్పుల్లో మునిగిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చెరకు, మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, పాలధర పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమ్యూల్‌కు విజయా డైయిరీని లీజుకు ఇవ్వడంపై తీవ్రఅభ్యంతరం వ్యక్తం చేస్తూ రానున్నరోజుల్లో జిల్లా వ్యాప్తంగా పర్యటించి పాడిరైతులకు జరుగుతున్న అన్యాయంపై పోరాటానికి సిద్ధం చేయనున్నట్లు చెప్పారు.

నిరసన దీక్ష చేస్తున్న వెంకటాచలం నాయుడు

బోధన ఉపకరణాలు పంపిణీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఆత్మస్థైర్యంతో మానసిక వైకల్యాన్ని జయించాలని చిత్తూరు ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు కోరారు. శనివారం స్థానిక బాలాజీకాలనీ మండలపరిషత్ ఉన్నతపాఠశాల్లో ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న ప్రత్యేక మానసిక వైకల్యం కలిగిన పిల్లలకు భోదన ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ప్రతిభకు వికలాంగత్వం అడ్డుకాదని అన్నారు. ఈ విషయాన్ని అనేక మంది రుజువు చేశారని లోపాలను పదేపదే గుర్తు చేసుకోకుండా ప్రతిభతో ముందుకు సాగిపోయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధిరి విజయేంద్రరావు, చిత్తూరు ఎంఈఒ, ఉపాధ్యాయులు, ప్రత్యేక వైకల్యం కలిగిన పిల్లలు పాల్గొన్నారు.

వెలవెలబోయిన మాంసాహార దుకాణాలు

ప్రజాశక్తి- తిరుపతి సిటి

భోగి పండుగ అంటే ప్రతిఒక్కరూ మాంసాహారాన్ని భుజిస్తారు. మాంసాప్రియులంటే మరీను. కానీ ఈ ఏడాది భోగి పండుగ శనివారం రావడంతో తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి వారిని భక్తి శ్రద్దలతో కొలిచే తిరుపతి వాసులు కొంత ఇబ్బందికరమే. మాంసాహారాలు భుజించకుండా కేవలం ఆకుకూరలతో సరిపెట్టుకున్నారు. దీంతో నగరంలోని మాంసాహార దుకాణాలన్ని వెలవెలబోయాయి. మాంసప్రియులు మటన్, చికెన్, చేపలు ఎక్కువుగా తింటుంటారు. తిరుపతి నగరంలోని ప్రతివీధుల్లో కనీసం పదుల సంఖ్యలో చికెన్, మటన్ దుకాణాలు వెలిశాయి. తిరుపతి వ్యాప్తంగా సుమారు 10వేలకు పైగా చికెన్ సెంటర్లు ఉంటాయని వ్యాపార వర్గాల అంచనా. తిరుపతి లీలామహాల్ సర్కిల్ వద్ద ఫిష్‌మార్కెట్, సుబ్బారెడ్డి నగర్, కోమల అమెరికన్ బార్ సర్కిల్, తిరుచానూరు శ్రీనివాస కల్యాణమండపాలు, శిల్పారామం సర్కిల్, బైరాగిపట్టెడ, ఎంఆర్ పల్లి, వైకుంతాపురం ఆర్చు, సత్యనారాయణపురం సర్కిల్, గాందీపురం తదితరల ప్రాంతాల్లో చేపల విక్రయాలు ఎక్కువుగా ఉంటాయి. తిరుపతి కృష్ణాపురంఠాణా సమీపంలో ఉన్న పెద్ద మసీదు ప్రాంతంలో మటన్ విక్రయాలు రోజు లక్షల రూపాయలకు జరుగుతుంది. పండుగ దినాల్లో అది మరీ రెంటింపు స్థాయిలో విక్రయాలు సాగుతాయి. కానీ ఈ ఏడాది భోగి పండుగ శనివారం రావడంతో అధికశాతం మాంసాహారాలను పక్కన పెట్టారు. పైగా ఆదివారం రోజు కూడా పెద్దలకు బట్టలు పెట్టడం, పితృతర్పణం ఉండడంతో ఆ రోజు కూడా పెద్దగా ఎవ్వరు మాంసాహారం తినరు. దీంతో నగరంలోని మాంసాహార దుకణాలన్ని వెలవెల పోయాయి. ఎక్కువ శాతం దుకాణాలు తెరుచుకోకపోవడం గమనార్హం.

ఆఫర్ల హోరు

ప్రజాశక్తి-తిరుపతి సిటి: సంక్రాంతి పండుగల సమయంలో వివిధ రకాల వస్త్ర, ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్, బంగారు ఆభరణాల దుకాణాలు ఎక్కువుగా ఆఫర్లు పెడుతుంటారు. మహిళలను, సామాన్యులను ఆకర్షించేలా తక్కువ ధరలకే నాణ్యమైన వస్తువులంటూ నగరంలోని పలు కూడాల్లో బోర్డింగులు ఏర్పాటు చేస్తారు. తిరుపతి నగరం చుట్టుపక్కల పల్లెలకు ప్రదాన కేంద్రం. ఇక్కడ వేల సంఖ్యలో వస్త్ర దుకాణాలు ఉన్నాయి. భారీ కార్పొరేట్‌స్థాయి వస్త్ర దుకాణాలు సైతం 19 వరకు ఉన్నాయి. అపూర్వ, శుభమస్తు, సిఎంఆర్, చందనబ్రదర్స్, సౌత్‌ఇండియా షాపింగ్ మాల్, పెరుమాళ్‌సిల్క్స్, పసుపుపర్తి, బొమ్మన బ్రదర్, జమునా శిల్క్స్, లక్ష్మీనారాయణ సిల్క్స్, చందన రమేష్ బ్రదర్స్, ఎంజిఆర్ షాపింగ్ మాల్, ఆర్ఎస్ బ్రదర్స్, కుమార్ షర్ట్స్, ఆర్ఎస్ డ్రసెస్, శివాణి, వంటి కార్పొరేట్ వస్త్ర దుకాణాల్లో కేవలం రూ.500లకే మూడు శారీలు, వన్ ప్లస్‌వన్, టు ప్లస్ టు, రూ.99 నుంచే రూ.999 వరకు ఫ్యాయింట్, షర్టులు, కేవలం రూ.200 నుంచి ఫ్యాన్సీ శార్సీ, రూ.99, రూ.129, రూ.169, రూ.199 లకే మిడ్డీలు, మహిళల టాప్‌లు, లెగ్గీన్లు, చూడీధర్స్, జీన్స్ ఫాయింట్లు, టీషర్టులు ధరలు ఆపర్లగా అందిస్తున్నారు. లుంగీ, నాలుగు మూర్ల పంచె, 8 మూర్ల పంచెలు కేవలం రూ.200లకే, వెంకటగిరి నూలు చీర పెద్దలకు పెట్టేవి కేవలం రూ.499లకే అందిస్తామంటూ భారీ బోర్డులు పెట్టారు. దీంతో వారం రోజుల నుంచి తిరుపతి బజారు వీధులన్ని జనాలతో నిండిపోయాయి. చిన్నపెద్ద, పేద, ధనిక, ముసలి ముతక అని తేడా లేకుండా ప్రతిఒకరూ వస్త్ర దుకాణాల బాటపట్టారు. పేదవారు, సామాన్యులు సైతం తెలుగువారికి అత్యంత ముఖ్యమైన సంక్రాంతి పండుగలను జరుపుకోవాలని, తమకున్నంత వరకు, మరికొంత మంది అప్పలు చేసి మరీ పిల్లలకు బట్టులు తీసిచ్చేందుకు పరుగులు తీశారు. కార్పొరేట్ వస్త్రదుకాణాలే కాదు. మధ్య చిన్నతరహా వస్త్ర దుకాణాలు సైతం తిరుపతి నగరంలోని వేలసంఖ్యలో వెలిశాయి. అక్కడ కూడా ఆపర్లు పేరుతో భారీ డిస్కొంట్లు పేరుతో 40, 60 శాతం రాయితీలతో బట్టలు విక్రయాలు చేశారు. సరికొత్త మాడల్స్‌ను సామాన్యులకు అందుబాటులో ఉంచామని ఆకర్షించే బోర్డింగ్‌లు, బ్రోచర్లు, పాంప్లేట్లతో ప్రజలకు షాపులకు క్యూ కట్టేలా చేశారు. దీంతో కేవలం ఒక తిరుపతిలో రోజుకు కనీసం 4 లక్షల రూపాయలకు పైగా వ్యాపారాలు జరిగాయన్నది వ్యావాపార వర్గాల అంచనా. వీటితో పండగ రోపజుల్లో ఇళ్లకు అవసరమైన గృహోపకరణాలు, టీవీ, ఫ్రీజ్, గ్రౌండర్, మిక్సీలు, వాషింగ్‌మిషన్లు, ఫాన్లు, ఏసిలు, కూలర్లు, చెప్పలు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, ఎలక్ట్రికల్ వస్తువులను సైతం వినియోగదారులను ఆకర్షించే స్థాయిలో ఆఫర్ల పేరుతో భారీ డిస్కొంట్లు ఏర్పాటు చేశారు. బంగారు దుకాణాల్లో సైతం వినియోగదారులకు భారీ బహుమతులు, క్యాలెండర్లు, బ్యాగులు, పసుపు కుంకాలు, చీరలు, జాకెట్లు బహుమతులగా అందజేసి, వినియోగాదారులను ఆకట్టుకున్నారు. మొబైల్ ఫోన్స్ షాపులు సరికొత్త మోడల్స్‌ను తక్కువ ధరకు, ఎక్కువ ఫీచ్చర్లు వచ్చేలా ఏర్పాటు చేసి యువతను ఆకట్టుకున్నారు.

తిరుపతిలో రద్దీ ప్రాంతాలు, ప్రధాన బజారు వీధులైన గాంధీరోడ్డు, తిలక్‌రోడ్డు, ప్రకాశం రోడ్డు, జి.కార్‌స్ట్రీట్, కర్నాలువీధి, నేతాజీరోడ్డు, భేరీవీధి, చిన్నబజారు వీధి, వివి మహాల్ రోడ్డు, భవానినగర్, తీర్థకట్టవీధి, యాదవ్‌వీధి, కొత్తవీధి, ఎయిర్‌బైపాస్‌రోడ్డు, ఎంఆర్ పల్లి సర్కిల్, అన్నమయ్య సర్కిల్, వీధులు నిత్యం కలకలాడాయి. ప్రధాన మార్కెట్ ఏరియా గాందీరోడ్డు, తిలక్‌రోడ్డు, తీర్థకట్టవీధి, చిన్నబజారు వీధులు గత నాలుగు రోజులుగా నిత్యం రద్దీగా ఉన్నాయి.

శ్రీవిద్యానికేతన్‌లో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శ్రీవిద్యానికేతన్‌లో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ డాక్టర్ మంచు మోహన్‌బాబు, మా అధ్యక్షులు సిని హీరో మంచు విష్ణుని మనోజ్ సంఘం అధ్యక్షులు ముత్తంశెట్టి సునీల్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఉప ముఖ్యమంత్రిని కలిసిన గుణశేఖర్‌నాయుడు

ప్రజాశక్తి-ఎస్ఆర్‌పురం: డిప్యూటీ సీఎం నారాయణస్వామిని ఎస్ఆర్‌పురం మండలంలోని కటికపల్లి పంచాయతీ పిల్లిగుండ్లపల్లి గ్రామానికి చెందిన వాటర్‌షెడ్ మాజీ ఛైర్మన్ గుణశేఖర్‌నాయుడు కలిశారు. శనివారం ఉదయం పుత్తూరులోని ఉపముఖ్యమంత్రి నివాసంలో కలిసి శాలువతో సన్మానించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

నారా లోకేష్‌ను కలిసిన గాలి భానుప్రకాష్

ప్రజాశక్తి-నగరి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను నారావారిపల్లెలో శనివారం నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను, ప్రజా వ్యతిరేక నిర్ణయాల ప్రతులను తగలబెట్టాలనే నారా చంద్రబాబునాయుడి ఆదేశాల మేరకు తిరుపతిలోని తన స్వగహం వద్ద రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో-1 ప్రతులను భోగి మంటల్లో వేసి కాల్చారు.

లోకేష్, బాలకష్ణను కలిసిన టీడీపీ నాయకులు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: బాలకష్ణ, లోకేష్‌లను చంద్రగిరి మండలం నారావారిపల్లిలో శనివారం సంక్రాంతి పండగ సందర్భంగా మండల టీడీపీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ మండల అధ్యక్షులు జయప్రకాష్‌నాయుడు, ఎంపీటీసీ గోమతి, సర్పంచులు ప్రకాష్ నాయుడు, ద్రాక్షాయణి, నాయకులు వాసుదేవ నాయుడు, రమణ, ధరణి, విక్రమ్, మంజూ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో మంత్రి పూజలు

ప్రజాశక్తి-పులిచెర్ల: రాష్ట్ర అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శనివారం పులిచెర్ల మండలం పాళెం అయ్యప్పస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆలయం వద్దకు చేరుకున్న మంత్రి పెద్దిరెడ్డికి ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అయ్యప్పస్వామికి అభిషేకాలు, అర్చనలు, పూజలు చేపట్టారు.

సంక్రాంతి సుఖ సంతోషాలను నింపాలి

ప్రజాశక్తి- పలమనేరు : ఈ సంక్రాంతి పండుగ ప్రజలందరి జీవితాలలో సుఖ సంతోషాలు నింపాలని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆయన శనివారం ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతిఒక్కరికీ ఆరోగ్యాన్ని, ఐశ్వర్యాన్ని ఆ భగవంతుడు ఇవ్వాలని, సకాలంలో వర్షాలు విరివిగా కురిసి పంటలు బాగా పండి రైతులు సిరిసంపదలతో సుఖంగా ఉండాలని కోరారు.

యువతకు అందని ఉద్యోగావకాశాలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఆంధ్రా యువతకు ఉద్యోగ భుక్తి కల్పించాలనే ఉద్దేశం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు లేదని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి, బీసీ వెల్ఫేర్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న సుమారు ఐదు లక్షలకు పైగా గెజిటెడ్, నాన్ గెజిటెడ్, ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టకుండా మోసగించిన జగన్మోహన్ రెడ్డి ఆంధ్రా యువతకు క్షమాపణలు చెప్పాలని ఉమేష్ డిమాండ్ చేశారు.

తిరుప్పావై ప్రవచకులకు సన్మానం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : పట్టణంలోని శ్రీ ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజులు వారి దేవస్థానంలో డిసెంబర్ 16 నుంచి జనవరి 14వ తేదీ వరకు ధనుర్మాసం సందర్భంగా గోదాదేవి ఆండాళ్ తమిళ కథ తిరుప్పావై ప్రవచనాలను రోజూ సాయంత్రం ప్రవవచకులు డాక్టర్ జి.గోవిందస్వామి ఉపన్యాసం నిర్వహించారు. వీరికి ఏబ్బారు కీర్తిశేషులు శ్రీమతి విజయగోపాల్, కోకిలమ్మ జ్ఞాపకార్థం వారి మనవడు మహేంద్ర, గురుదేవ్ సన్మానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ లారీ మోహన్, గురుకులం, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఓట్ర జయరాం వర్ధంతి

ప్రజాశక్తి-రేణిగుంట: రేణిగుంటలోని పాంచాలినగర్‌లో శనివారం ఓట్ర జయరాం వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట రమణ, కథా రచయిత ప్రకాష్‌రావు సంయుక్తంగా మాట్లాడుతూ ఓట్ర జయరాం మూఢనమ్మకాలకు వ్యతిరేకమని.. అభ్యుదయ పద్ధతిలో పనిచేశారన్నారు. ప్రజాకవి వేమన జయంతి జనవరి 19 నుంచి 27 వరకు రేణిగుంట మండలంలోని పాఠశాలల్లో మన పద్యం-భావం పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించి వేమన భావాల వ్యాప్తికి కషి చేస్తామని తెలిపారు. వేమన విజ్ఞాన కేంద్రం తిరుపతి కన్వీనర్ నాగార్జున జబ్బార్, నిర్మల, సురేష్, రామ్మూర్తి, భాగ్యలక్ష్మి, సుధాకర్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సైకో పోవాలి..సైకిల్ రావాలి: టీడీపీ

ప్రజాశక్తి-వి.కోట: టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మాజీ మంత్రి అమరనాథరెడ్డి సూచనలతో శనివారం వి.కోటలోని ఎన్టీఆర్ కూడలి వద్ద టీడీపీ నేతలు, కార్యకర్తలు జీవో-1 ప్రతులను భోగి మంటలలో వేసి కాల్చారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రామచంద్రనాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కే ధోరణితో తీసుకొచ్చిన జీవో-1ని తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండు చేశారు. బ్రిటిష్ కాలం నాటి చట్టాలతో ప్రభుత్వం ప్రతిపక్షాలను, ప్రజాసంఘాలను అణిచివేయాలని చూడటం అవివేకమన్నారు. ఈ సందర్భంగా సైకో పోవాలి.. సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. సంక్రాంతి పండగను ప్రజలు, టీడీపీ కుటుంబ సభ్యులందరూ ఆనందంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షులు రంగనాథ్,

మండల ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, మండల యువత అధ్యక్షులు ధీరాజ్, పార్లమెంటరీ యువత కార్యదర్శి శబరీష్, రాష్ట్ర సాంస్కతిక కార్యదర్శి మునిరత్నందాసు, ఎస్సీసెల్ అధ్యక్షులు నారాయణప్ప, సర్పంచ్ విశ్వనాథ్, జనార్దన్‌రెడ్డి, వి.కోట పట్టణ పార్టీ ప్రెసిడెంట్ నారాయణస్వామి, సురేంద్ర, రాము, గౌస్పీర్, సుధా, సురేష్ అమానుల్లా తదితరులు పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరు: సీఎం జగన్మోహన్‌రెడ్డి ఇటీవల అమల్లోకి తీసుకొచ్చిన జీవో-1 ప్రతులను శనివారం ఉదయం టిడిపి నేతలు భోగి మంటల్లో వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు జరుపుకోకుండా వైసీపీ ప్రభుత్వం కుట్రలతో తెచ్చిన జీవోను హైకోర్టు సైతం తాత్కాలికంగా నిలిపివేసిందని.. అధికార పార్టీ ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ఆ జీవోను ఉపసంహరించుకోవాలని డిమాండు చేశారు. పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షుడు వెంకటేష్, మండల టీడీపీ అధ్యక్షుడు స్వామిదాస్, పెనుమూరు ఏఎంసీ మాజీ వైస్ ఛైర్మన్ శ్రీధర్ యాదవ్, పార్లమెంటు టీడీపీ ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి దేవసుందరం, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి జ్యోతిరెడ్డి, మాజీ సర్పంచ్ జాన్, నేతలు జాన్, జయప్రకాష్, క్రిష్ణన్, వెంకటేష్, గోపి, శంకర్, హరిప్రకాష్ పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన చీకటి జీవోను వెంటనే రద్దు చేయాలని నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గాలి బానుప్రకాష్ ఆదేశాల మేరకు శనివారం టీఎన్‌టీయూసీ చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు రావిళ్ల మాధవనాయుడు ఆధ్వర్యంలో భోగి మంటల వద్ద ధర్నాలు చేపట్టారు. చీకటి జీవోలను భోగిమంటల్లో వేసి తగలబెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ చేపడుతున్న కార్యక్రమాలతో వైసీపీకి భయం పుట్టుకొచ్చి జీవో-1ని విడుదల చేసిందని.. ఇలాంటి జీవోలు తీసుకురావడం దారుణమన్నారు. కార్యక్రమంలో నాయకులు దొరస్వామి, మోహన్‌బాబు, రమేష్, లక్ష్మయ్య, నందిమంగళం మాజీ సర్పంచ్ రామచంద్రనాయుడు, లక్ష్మణ ఆచారి, పాలన భాస్కర్, సుబ్రహ్మణ్యంనాయుడు, వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

మిట్టపల్లూరులో...
పుత్తూరు మున్సిపాలిటీ మొదటి వార్డు మిట్టపల్లూరు గ్రామంలో చిత్తూరు పార్లమెంట్ బీసీసెల్ అధ్యక్షులు షణ్ముగరెడ్డి భోగి మంటల్లో జీవో-1 ప్రతులను గ్రామస్థులతో కలిసి శనివారం భోగి మంటల్లో తగులబెట్టారు. కార్యక్రమంలో వార్డు అధికార ప్రతినిధి కుప్పారెడ్డి, ఆర్ముగరెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి, గణపతి, కన్నయ్య, అర్జున్‌రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పిచ్చాటూరు : ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయించడం అన్యాయమని తిరుపతి పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు కె.సతీష్‌నాయుడు, మండలాధ్యక్షులు తిరుమలరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వేలూరు గ్రామంలో ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన జీవో-1

ప్రతులను భోగి మంటల్లో వేసి కాల్చారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకుడు ప్రభాకర్ నాయుడు, టీడీపీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఊరూరా సంక్రాంతి శోభ

పులిచెర్ల-ప్రజాశక్తి: తెలుగు లోగిళ్లలో సంక్రాంతి శోభ వెల్లువెత్తుతోంది. అంగరంగ వైభవంగా చేసుకునే మూడు రోజుల పండగలో మొదటి రోజు భోగి మంటలతో పండుగకు స్వాగతం పలికారు. ఇళ్లముందు రంగవల్లులతో తెలుగు ముంగిళ్లు కళకళలాడుతున్నాయి. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. భోగభాగ్యాల భోగికి మంటలతో ప్రజలు సాదర స్వాగతం పలికారు. పులిచెర్ల మండలంలో తెల్లవారుజాము నుంచే పెద్ద ఎత్తున భోగిమంటలు వేశారు. అనంతరం స్నానమాచరించిన ప్రజలు కొత్త బట్టలు ధరించి ఒకరికొకరు భోగి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

రేణిగుంట: కరకంబాడి గ్రామంలోని అమరరాజా పరిశ్రమ ఆవరణలో శనివారం భోగి మంటలు వేశారు. అమరరాజా గ్రూప్ సంస్థల ఫౌండర్, ఛైర్మన్ గల్లా రామచంద్రనాయుడు, మాజీ మంత్రివర్యులు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గల్లా అరుణకుమారి, అమరరాజా గ్రూప్ సంస్థల ఛైర్మన్, గుంటూరు పార్లమెంటు సభ్యులు గల్లా జయదేవ్ దంపతులు, అమర హాస్పిటల్ అధినేత్రి రమాదేవి దంపతులు, అమరరాజా గ్రూప్ సంస్థల బోర్డు ఆఫ్ డైరెక్టర్లు గల్లా అశోక్ (సినీ హీరో), గల్లా సిద్ధార్థ, హర్షవర్ధన దంపతులు, విక్రమాదిత్య దంపతులు పాల్గొన్నారు.

భూ సదస్సును జయప్రదం చేయాలి

ప్రజాశక్తి- పలమనేరు: జనవరి 23న పలమనేరులో భూ సమస్యల పై జరిగే సదస్సును జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబుల్ రాజు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా స్థానిక సిఐటియు కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం పెద్ద పంజాణి మండల ప్రధాన కార్యదర్శి అమర్ నారాయణ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో దళితులు, నిరుపేదలు సాగు చేసుకుంటున్న భూములపై గద్దల్లా కన్నేసి వాటిని అధికారులను అడ్డం పెట్టుకొని దౌర్జన్యంగా లాక్కుంటున్నారని వాపోయారు. జిల్లాలో ఇప్పటికే వేలాది ఎకరాలు రకరకాల పద్ధతిలో భూములను స్వాధీనం చేసుకొని అనుభవిస్తున్నారని విమర్శించారు. గత 50 సంవత్సరాలుగా దళితుల అనుభవంలో ఉన్న భూములను పట్టాల కోసం అర్జీలు పెట్టుకున్నా ఇవ్వకుండా అలాంటి భూములను జగనన్న కాలనీల కోసం, ప్రభుత్వ అవసరాల కోసం తీసుకోవడం ఎంతవరకు న్యాయమన్నారు. ఇప్పటికైనా పేదలు, దళితుల అనుభవంలో ఉన్న భూములకు అధికారులు చొరవచూపి భూ పంపిణీలో పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో దళితుల శ్మశాన వాటికలకు స్థలం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా కలెక్టర్ దళితుల స్మశాన వాటిక స్థలం మంజూరుకు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ ప్రకటనలకే పరిమితం అయ్యిందన్నారు. శ్మశానాలకు దారులు లేకుండా అగ్రవర్ణాల వారు ఆక్రమించుకుంటున్నారని వెంటనే స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. అన్యాక్రాంతమైన వేలాది ఎకరాలను భూమిలేని నిరుపేదలకు పంచి పెట్టాలని కోరారు. ఈ సమస్యలపై జనవరి 23వ తేదీన పలమనేరులో జరుగు భూ సదస్సుకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు దడాల సుబ్బారావు హాజరుకానున్నారని.. జిల్లాలోని వ్యవసాయ కార్మికులు, భూమిలేని నిరుపేదలు, దళితులు పెద్ద ఎత్తున హాజరై సదస్సును జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల నాయకులు శివయ్య, వేణుగోపాల్, బాలసుబ్రమణ్యం, పాకాల సుబ్రహ్మణ్యం , వెంకటరమణ, గుర్రం సుబ్రహ్మణ్యం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో రైతుబజారు ప్రారంభిస్తాం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు పట్టణంలోని ఐ.సి.ఎస్ రోడ్డులో ఏర్పాటైన తాత్కాలిక కూరగాయల మార్కెట్‌ను ఎమ్మెల్యే వరప్రసాద్ రావు నాయకులతో కలిసి శనివారం పరిశీలించారు. అక్కడి వ్యాపారులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూరగాయల మార్కెట్ నిర్మాణం పూర్తి కావస్తోందని, మరో రెండు, మూడు నెలల్లో వ్యాపారులకు అప్పగిస్తామని తెలిపారు. రైతుబజారును మరో రెండు వారాల్లో ప్రారంభిస్తామన్నారు. పండుగ రోజులు పూర్తయిన తరువాత వంతెన పనులు మొదలవుతాయని ఆయన వివరించారు. కార్యక్రమంలో నాయకులు అజీజ్ ఖాన్, అన్నం మురళి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి :
పట్టణంలోని స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 1998-99 సంవత్సరం పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు విద్యాబోధన చేసిన గురువులను సన్మానించారు. 25 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులందరూ ఒకే చోట కలవడం అద్భుతమని కొనియాడారు.

విద్యార్థుల జ్ఞాపకాలు పదిలం

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మండలంలోని గుండ్లకట్టమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 32 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థి రుషేంద్రపతిరెడ్డి ఆధ్వర్యంలో పూర్వవిద్యార్థులందరూ ఒక్కటయ్యారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు కళావతి, సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 32 ఏళ్ల క్రితం విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పినందుకు తమకు సంతప్తిగా ఉందన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు.. మిత్రులకు జ్ఞాపికలు అందించారు. జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని ఆహ్లాదంగా గడిపారు.

NOTICE

Global Agrigenetics

In order to make the indian farmers internationally competitive, Global Agrigenetics india Private Limited, brings to you the following 100% Water Soluble Mixture Fertilizers as per order dated 24.10.2015 issued by Ministry of Agriculture & Farmers welfare, Govt of india, New Delhi.

S.No.	Name of the Fertilizer	Total N(%)	Total P(%)	Total K(%)
1	18:46:00	18	46	00
2	00:52:34	00	52	34
3	12:61:00	12	61	00

Salient Features
1. 100% Water Soluble
2. Improves the quality and yield of the produce
3. Suitable to use through drip irrigation and foliar application

Packing: Available 100ml to 5lts.
Supply and sales of above grades will be done after 15 days

GLOBAL AGRIGENETICS INDIA PRIVATE LIMITED
(A Subsidiary of Nuziveedu Seeds Limited Regd office: D.No. 5-97-5, Subeej house, 6/12, Brodipet, GUNTUR-522 002, A.P India

19న బీఆర్ అంబేడ్కర్ జీవిత చరిత్రపై కళా ప్రదర్శన

ప్రజాశక్తి-నాయుడుపేట: నాయుడుపేటలో సంఘం శరణం గచ్చామి పేరుతో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవిత విశేషాలు ,ఆశయాలపై జరిగే కళా నాటక ప్రదర్శన జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమానికి నాయుడుపేట మున్సిపాలిటీ 24వ వార్డు కౌన్సిలర్ దారా రవి, జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు మావిళ్ళపాటి మహేష్, వైసీపీ నాయకులు దశరథరామిరెడ్డి పాల్గొన్నారు. జనవరి 19వ తేదీన నాయుడుపేటలోని ఉన్నత పాఠశాలలో జరిగే నాటిక ప్రదర్శనకు ప్రజానాట్యమండలి సహకారం స్ఫూర్తిదాయకమని తెలిపారు. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు మహేష్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేడ్కర్ జీవిత చరిత్రపై జరిగే నాటిక ప్రదర్శన వీక్షించడం.. పట్టణ ప్రజానీకానికి మంచి సదావకాశమన్నారు. కార్యక్రమంలో జె వి కె ఎస్ జిల్లా అధ్యక్షులు గోపాల్, సిబిటియు జిల్లా కమిటీ సభ్యులు చాపల వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేలపై దాడులు

ప్రజాశక్తి -గూడూరు: అయ్యావారిపాలెం గ్రామంలో శనివారం కోడిపందేలు నిర్వహిస్తుండగా దాడులు నిర్వహించి ఎనిమిది మందిని అరెస్టు చేయడంతోపాటు ఐదు కోళ్లు, 13 ద్విచక్రవాహనాలు, ఓ ఆటో, 9 సెల్‌ఫోన్లు, రూ.15 వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై బ్రహ్మనాయుడు తెలిపారు. పండుగలు ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

గిరిజనులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి-చిల్లకూరు: కడివేడు గ్రామంలోని నక్కలవారికండ్రిగ గిరిజన కాలనీ, నాంచారం పేట ప్రాంతాల్లో రామానాయుడు ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం మహిళలకు చీరలు, పురుషులకు పంచెలు పంపిణీ చేశారు. రాజనేని రామా నాయుడు ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీనివాస్‌నాయుడు, సతీమణి శిరీష చేతులు మీదుగా దుస్తులు పంపిణీ చేశారు.

IN THE COURT OF THE VIII ADDL. DISTRICT JUDGE,CHITTOOR
O.S. No. 18 OF 2020

Between
Y.Chinnaswamy Naidu and others ...Plaintiffs
And
Y.Munirathnam Naidu and others ...Defendants

SUMMONS/NOTICE TO DEFENDANTS NO.7/RESPONDENT NO.7
Smt G.Varalakshmi
Wife of G.Venu, residing at Lakshmaihvuru Village,Vavilthota Post, Puthalpattu Mandal,Chittoor District
Madam,Please take summons/notice that the above suit/petition in I.A.No.32/ 2020 filed by the plaintiffs/petitioners against you and the same is posted to 08-02-2023 for your appearance. If you do not appear on **08.02.2023 at 10-30** A.M before this Hon'ble court either in person or through an Advocate the matter will be decided on exparte against you.

Sd/- L.MOHAN BABU,
Advocate for Plaintiffs
Chittoor, Date:06-12-2022

సాధారణ సమాచారం

గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి- రేణిగుంట: గుర్తు తెలియని వ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన మొలగమూడి వద్ద శనివారం జరిగింది. గాజులమండ్యం ఎస్సై ధర్మారెడ్డి కథనం మేరకు.. పుత్తూరు-తిరుపతి జాతీయ రహదారి మొలగమూడి గ్రామం వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతిచెంది ఉండటం గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి శరీరంపై పచ్చ రంగు షర్టు, ఎరుపు రంగు నిక్కర్ ధరించి ఉన్నాడు. మృతిని వద్ద ఎటువంటి వివరాలు లేవని తెలిపారు.

మహిళా పాడిరైతులకు ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలంలోని గుండ్లకట్టమంచి శ్రీజ పాల డెయిరీ సీఈ జయతీర్థచారి ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళా పాడిరైతులకు ముగ్గుల పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో వెలుగు ఏరియా కోఆర్డినేటర్ హరినాథ్, ఏపీఎం మీరాబాయి, చిత్తూరు ఏసీ శేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రారెడ్డి, వైసీపీ నాయకులు మొగిలిరెడ్డి, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-గూడూరు రూరల్: మండల పరిధిలోని కుందకూరు గ్రామంలో కనుమరాయుని కొండపై వెలసియున్న శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహస్వామికి శనివారం పూజలు చేపట్టారు. తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ ఛైర్మన్ చదలవాడ కష్ణమూర్తి, ప్రముఖ మైనింగ్ వ్యాపారవేత్త బత్తల సుబ్బారెడ్డి, ఆయన కుమారుడు బత్తల సుజిత్‌రెడ్డి , కుందకూరు సర్పంచ్ శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు బాబు రెడ్డి, మనుబోలు కష్ణయ్య, దేవస్థాన కమిటీతో కలిసి పూజల్లో పాల్గొన్నారు.

నిజాయితీని చాటుకున్న టీడీపీ నాయకుడు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణంలోని వాసవీనగర్‌లో నివాసముంటున్న దంపతులు ద్విచక్రవాహనంపై బజారుకు వెళ్తుండగా తిరుపతి రోడ్డులో ద్విచక్ర వాహనం నుండి బ్యాగ్ కింద పడిపోయింది. ఆ దంపతులు చూసుకోకుండా ఇంటికి వెళ్లిపోయారు. ఈ సమయంలో టీడీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు వెళుతుండగా బ్యాగ్‌ను తీసి చూడగా ఇంటి తాళాలు, విలువైన సెల్ ఫోను, రూ.3 వేలు నగదు ఉన్నట్లు గుర్తించారు. బ్యాగ్‌ను పోగొట్టుకున్న ఆ దంపతులు ఆ ఫోన్‌కు కాల్ చేయడంతో వారిని పిలిపించి వారికి టీడీపీ ఎస్సీసెల్ నాయకుడు వేలు అందించారు.

రిలయన్స్ స్మార్ట్ బజార్ ప్రారంభం

ప్రజాశక్తి-గూడూరు రూరల్: గూడూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో సమీపంలో ఉన్న పీ.ఎస్.ఆర్. మాల్‌లో నూతనంగా ఏర్పాటైన రిలయన్స్ స్మార్ట్ బజారును శనివారం ఉదయం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పొణకా దేవసేనమ్మ, ప్రముఖ పారిశ్రామికవేత్త, వైకాపా నేత పొణకా శివకుమార్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలోఅభిషిక్తా రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మైథిలి హాస్పిటల్ అధినేత డాక్టర్ రమణబాబు, డాక్టర్ మైథిలి, మురళీమోహన్ రాజు, కోదండరామయ్య, సుకన్య , నాసిన నాగులు , శాంతి , శశికళ, గోపాల్ యాదవ్, హాషిం, ముని, సాయి, శివాభి ఛానెల్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE,CHITTOOR
I.A.No. 188 of 2022

I.A.No.27 of 2021
I.A.No. 34 of 2014
O.S.No. 215 of 1983
Prl Sub Court of Tirupati

Between: **Sathyanarayana** ...Petitioner/2nd Plaintiff
And
Munirathnam Pillai (died) and others ...Respondents

To **NOTICE TO RESPONDENTS NO.21 & 22**
R21) Amaravathi@ Roja
W/o M.Nagabushanam Pillai, r/at Bodidevarapalli Village, Devalampeta Post,Vedurukuppam Mandal, Chittoor District, AP
R22) M.Kiran,
son of M.Nagabushanam Pillai, r/at Bodidevarapalli Village, Devalampeta Post,Vedurukuppam Mandal, Chittoor District, AP
Sir, Whereas the above petition filed the above I.A.No.188 of 2022 to bring proposed Lrs and deceased 3rd and 14th respondents as respondents 26 to 30 on record.The above interlocutory application stands posted to **31-01-2023** for your apperane before the said court, please be present on the said date at about 10-30 A.M either in person or through an advocate failing which the matter will be decided exparte in your absence.
Hearing Date:31-01-2023

SD/- V. MOHANRAMI REDDI
Advocate-Chittoor,Cell No.94409 39038